# 'నాన్నా! అని పిలిస్తే?



బి వి డి ప్రసాదరావు

తలవని తలంపుగా అతను, ఆమె ఒకరి కొకరు తారసపడ్డారు.

వాళ్ళిద్దరూ ప్రశ్నార్థకంగా చూసుకున్నారు. వాళ్ళిద్దరూ ఒకరి కొకరు గుర్తించుకోవడానికి పెద్దగా కష్టపడ లేదు.

'ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు?' అనుకున్నారు, మనసుల్లో. వెంటనే ఎలా పలకరించుకోవాలో తెలియక వాళ్ళిద్దరూ సందిగ్ధావస్థలో మునిగి పోయారు.

అంతకు కొన్ని నిమిషాల ముందు అతను ఆ హాస్పిటల్ కు వచ్చాడు, ఉద్యోగరీత్యా.

'డాక్టర్‌గారు ఇన్—పేషెంట్సును చూడ్డానికి వెళ్ళా' రని అక్కడ గేట్ బాయ్ చెపితే కుర్చీలో కూర్చున్నా డతను.

అక్కడ ఓ. పి. లు ఇద్దరే ఉన్నారు.

వాళ్ళలో ఆమె ఒకతె.

అతను గోడమీద పెయింటింగ్స్‌ను చూస్తూ తల తిప్పేసరికి ఆమె అతని దృష్టిలో చిక్కుకుంది.

యాదృచ్ఛికంగా జరిగిన ఈ కలయికకు వాళ్ళిద్దరూ ఎంతగానో ఆశ్చర్యపోయారు.

"సరి! నువ్వా? ఎన్నాళ్ళకు మళ్ళీ కనిపించావ్! బాగున్నావా?" అతనే తొలుత పలకరించాడు.

"ఊఁ" కొట్టిం దామె, అస్థిరంగా బెంచీ బల్ల మీద కదులుతూ.

"ఏమి టిలా వచ్చావ్?" ఆగి అడిగా డతను.

"డాక్టర్‌గారి వద్దకు ఎందుకు వస్తారు?" చిన్నగా నవ్విం దామె.

"భలే! నేనూ వచ్చాను. మరి నేను పేషెంటునా?"

"మరి?!"

"మందుల కంపెనీ ప్రతినిధిని." చిన్నగా నవ్వేశా డతను.

అంతలోనే డాక్టర్‌గారు వచ్చారు.

ఓ. పి. లు లేచి నమస్కరించారు.

అతనూ డిటో.

"హలో! చాలా రోజులకు. హౌవుడు యు డూ?" డాక్టర్‌గారు అతణ్ణి చిరునవ్వుతో పలకరించారు.

"ఫైన్." మెత్తగా నవ్వేశా డతను.

అతను, డాక్టర్‌గారు ఎదురెదురుగా కూర్చున్నారు, కుర్చీలలో.

"ఒన్ మినిట్, ప్లీజ్!" అతని కేసి చూస్తూ అన్నారు డాక్టర్‌గారు.

"సోకే. ప్రొసీడ్, ప్లీజ్!" అతను.

"ఏమమ్మా! మందులు కొనుక్కుని తెచ్చారా?" ఒ. పి. ల్ని అడిగారు డాక్టర్‌గారు.

వాళ్ళిద్దరూ తలలు వూపారు.

ముందుగా ఒక ఒ. పి. వచ్చి, తను కొన్న మందులను చూపించింది, డాక్టర్‌గారికి.

వాటిని ఎలా వాడాలో డాక్టర్‌గారు ఆ ఒ. పి.కి వివరించారు.

ఆ ఒ. పి. వెళ్ళిపోయింది, డాక్టర్‌గారితో చెప్పేసి.

తరవాత ఆమె వచ్చింది.

ఆమె తెచ్చిన మందులను చూసి, అవి ఎలా వాడాలో ఆమెతో చెప్పారు డాక్టర్‌గారు.

డాక్టర్‌గారు చెప్పగా ఆమె వెళ్ళిపోయింది, బయటికి.

అంతలోనే అతను లేచి, "ఇప్పుడే వస్తాను" అని డాక్టర్‌గారితో చెప్పి బయటికి వెళ్ళాడు.

ఆమెను పిలిచాడు.

ఆమె ఆగింది.

"సరి! ఎక్కడ ఉంటున్నావు?" అడిగాడు.

"ఎందుకు?"

"ఒకసారి కలుద్దామని. చాలా రోజులైందిగా మనం కలిసి?"

ఆమె ఆగి, అడ్రెస్ చెప్పింది.

"ఆ మేడ వద్దకు వచ్చి, నీ గురించి అడిగితే..."

అతనికి అడ్డు పడి, "చాలు. పైగా, అక్కడ ఒక ముసలాయన ఉంటాడు. అతడు వాచ్‌మన్. అతన్ని అడిగితే చాలు. నా గది చూపిస్తాడు." చెప్పిందామె.

"థాంక్స్. ఈ పని చూసుకుని కలుస్తాను" అంటూ డాక్టర్ గారి వద్దకు వెళ్ళాడతను.

*  *  *  *

అతను ప్రభాకర్. ఆమె సరిత.

ప్రభాకర్ బి. ఎస్ సి. అయిన తరవాత ఖాళీగా ఉంటున్న రోజులవి.

సరిత ఫ్రెండ్ ప్లస్ క్లాస్‌మేట్ గీత.

ప్రభాకర్ చెల్లాయి గీత.

గీత ఇంటర్ చదువుతూంది. సైన్స్ గ్రూప్.

సరిత ఇల్లు, గీత ఇల్లు పక్క పక్కనే.

అందుచేత సరిత ఎప్పుడూ గీత ఇంటిలోనే ఉంటుంది.

సరిత అంటే గీత తల్లికి ఎంతో జాలి, ప్రేమ. కారణం—సరిత తల్లి లేని పిల్ల. తోబుట్టువులు కూడా ఆమెకు లేరు. పైగా, సరిత తండ్రి రాంబాబు గారు అన్ని వ్యసనాలూ ఉన్న మనిషి. తను తెచ్చిన జీతంలో సగం తన వ్యసనానికే వినియోగించుకుంటారు.

గీతతో బాటు సరితకూడా ప్రభాకర్ వద్ద పాఠాలు నేర్చుకుంటూండేది.

ఆ సమయాల్లోనే సరితతో ప్రభాకర్‌కు పరిచయం బాగా పెరిగింది. ఆ పరిచయం పోను, పోను ప్రేమగా మారింది.

ఒక రోజున సరితను ఒంటరిగా కలిశాడు ప్రభాకర్, వీలు చూసుకుని.

"సరి!"

"వూఁ."

"నీతో ఒక విషయం మాట్లాడాలి."

"ఏమిటది?"

# అవ్యక్తం

కడలిలో కలకలం
గర్భంలో రత్నం -
నింగిని తారకలు
జగతిని రేయీ పగలూ -
పువ్వు పువ్వుకూ ఒక రంగు
రంగు రంగుకూ కావి-
కడలి ఇంకిపోవచ్చు
కాలం రెక్క మారితే రత్నం బొగ్గు.
తారలు నేల రాలితే
రేయింబగళ్ళు తారుమారు -
పువ్వు వాడిన వేళ
పరిమళం ఏమౌతుంది ?
ఏది ఏమైనా
మనిషి మారడు —
మారితే
నెయ్యమే కయ్యమైన క్షణం
ఆ వీక్షణాలే నిప్పు కణికలు -
ఆ కణికల కరాళ హేల
మిగులుతుంది చితాభస్మం-
అదే మనిషి మనుగడకు
ఆఖరి క్షణం.

- ప్రసాద్

"ఇక్కడ కాదు. సాయంకాలం ఒంటరిగా పార్కుకు రా."

"ఎందుకు?"

అప్పుడే అటు ఎవరో వస్తున్నట్టు ఉండడంతో "వస్తుంది. రా, ప్లీజ్" అని గబ గబా అనేసి అక్కడి నుంచి వెళ్ళిపోయాడు ప్రభాకర్.

ఆ సాయంకాలం సరిత పార్కుకు వెళ్ళింది. వెళ్ళేంతవరకు ఆలోచించింది, 'ఎందుకు తనను ప్రభాకర్ రమ్మన్నాడా?' అని. కానీ, ఆమెకు ఏమీ ఆలోచనకు అందక, చిరాకనిపించింది. అయినా, ఎందుకో తెలుసుకోవాలన్న కుతూహలం ఆమెలో చిక్కగా ఉంది.

అప్పటికే ప్రభాకర్ పార్కులో ఉన్నాడు.

సరితను దూరం నుంచి చూసి, గబగబా ఆమె వద్దకు వచ్చాడు.

ఇద్దరూ వెళ్ళి ఒక పొద చాటున కూర్చున్నారు.

"ఎందుకు రమ్మన్నట్టు?" మొదట సరితే అడిగింది.

"చెప్తాను. కానీ, ఒక నిబంధన. నువ్వు అర్థం చేసుకోవాలి. అంతేకాని, అపార్థం చేసుకోకూడదు" అన్నాడు ప్రభాకర్.

"ఊహుఁ. చెప్పండి."

"సరి!" ఆగి, పిలిచాడు.

"వూఁ."

"నా మీద నీ కెలాంటి అభిప్రాయం ఉంది?"

"భలేవారే! మీరు మంచివారు. నాకు మాష్టారు. పైగా, నా శ్రేయోభిలాషుల్లో మీరూ ఒకరు."

"అబ్బబ్బా! అది కాదు." మెత్తగా విసుక్కున్నాడు ప్రభాకర్.

"మరి?" వింతగా కళ్ళు తిప్పింది సరిత.

"ఎలా చెప్పాలో అర్థం కాకుంది."

"మ అందుకేనా నన్ను రమ్మన్నది?"

"ఉహుఁ—కాదు."

"ఏమిటి, మీరు రమ్మనమనలేదూ?"

"అది కాదు. 'ఎలా చెప్పాలో' అన్న ఆలోచనలోనే చస్తున్నా." ప్రభాకర్ తనమీద తానే విసుక్కుంటున్నాడు.

ఆమె మౌనంగా నవ్వుతూ చూస్తూ కూర్చుంది.

"సరి!" ఆగి, పిలిచాడు ప్రభాకర్.

ఆమె చూసింది, అతని కేసి.

"సూటిగా అడిగేస్తున్నా—కావాలి. ఇంతకన్నా నేను వ్యక్తపరచలేను."

"ఏమిటో చెప్పండి." కుతూహలంతో అడిగింది సరిత.

"ఐ లవ్ యూ." నెమ్మదిగా పలికింది ప్రభాకర్ గొంతు.

సరిత ఉలిక్కి పడింది. అతని వంక కొన్ని క్షణాల పాటు చూస్తూ ఉండిపోయింది.

"ఏమంటావ్? నా కోరికను అంగీకరిస్తావు కదూ?" ప్రభాకర్‌లో ఆత్రత పెరుగుతూంది, సరిత ఏమంటుందోనని.

"మీరు తొందర పడుతున్నారు." మెల్లిగా పలికింది సరిత.

"లేదు. ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చాను."

"కావచ్చు. కానీ, నాది ఏ నిర్ణయమైనా, అన్నీ ఇంటి వాసాలు లెక్క పెట్టినట్టు ఉంటుంది."

తల దించుకుంది సరిత.

"అలా ఎందుకు అనుకోవాలి?"

"మరెలా అనుకోవాలి? మా అమ్మగారు నా కన్ని విధాలా సహాయం పడుతూంటే..."

ఆమెకు అడ్డు పడి, "ప్రేమకు ఏ విధమైన అడ్డులు ఉండవనుకో వచ్చుగా?" అన్నాడు ప్రభాకర్.

"కావచ్చు. దానికి అర్థం అంటూ [illegible] ఎవరూ హర్షించరుగా?"

"హాఁ. ఎవరో, ఏదో అనుకుంటారని మన మనసులను చంపుకుని కోరికలో [illegible] న్యాయం ఉండదంటావా?"

ఆమె ఏదో అనబోతూంటే ప్రభాకర్ అడ్డుపడి, "చూడు, సరి! నా మాట విను, ప్లీజ్! [illegible] నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నా ప్రేమను నువ్వు అంగీకరిస్తే, రేపు ఉదయం నువ్వు [illegible] వేసుకుని పార్కు కనబడాలి. లేదా, [illegible] నడతోనే నాకు తెలిసిపోతుంది. ఇక. వస్తా." అంటూ లేచి [illegible] వెళ్ళిపోయాడు అక్కడి నుంచి.

సరితకూడా లేచింది. ఇంటి [illegible] పట్టింది.

## వధువు కావలెను

ఉద్యోగము, అందం, సంపద గలిగిన (29 సం. 5 అ. 8 అం) స్మార్త బ్రాహ్మణ (శ్రీవత్స గోత్రం) ఇంజనీరుకు అందం, ఆకర్షణ, కనీసం 5 అ. 2 అం. ఎత్తు ఉన్న అమ్మాయి కావలెను. హోదా/వ్యాపారము లో ఉన్న రాయలసీమ, తెలంగాణ జిల్లాల వారు పూర్తి వివరాలతో Box No. 184, C/o Andhra Prabha Weekly, 'Express Centre' Hyderabad-29 కు వ్రాయండి. శాఖాంతరమైనా పరవాలేదు.

## అందమైన భార్య కావలెను

ఈ కాలంలో ప్రతి యువకుడూ అందమైన భార్యనే పొందాలని కోరుకుంటున్నాడు. యువతులు కూడా చూడచక్కని వాళ్ళే, అందమైన వాళ్ళే భర్తగా ఎంచుకొంటున్నారు. ఇదంతా అదృష్టంపైనే ఆధారపడి వుంటుంది. గోధుమవన్నె చాయ, ఆకర్షణీయమైన పర్సనాలిటీ కల చాలామంది యువతీయువకుల యుక్త వయస్సులో కేవలం ముఖంపైన **మొటిమలు** మరియు ముఖంలోని జిడ్డుతనం వలన నిరుత్సాహంగాను, కాంతిహీనంగాను కనపడతారు. అటువంటివారి పాలిట **నరూప్ లేప** నిజంగా ఒక వరప్రసాదమనే రుజువు అవుతుంది.

బెల్గాంకు చెందిన ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేదిక్ కంపెనీ "అమృత్ ఫార్మస్యూటికల్స్" సంప్రదాయమైన, ఆయుర్వేదపు సౌందర్య సాధనమైన ఈ "**నరూప్ లేప**"ను ప్రవేశపెట్టింది.

రాత్రి పడుకోబోయే ముందు ఈ "లేప"ని నీళ్ళతో కలిపి ముఖంపై రాయండి. ఇది **మొటిమలను**, మొటిమలవలన ఏర్పడిన నల్లని మచ్చలను రూపు మాపుతుంది. లేపనం మీరు రాసుకున్నప్పుడు అది చర్మంలో ప్రవేశించి అదనపు నూనెను, జిడ్డుతనాన్ని పీల్చివేసి మీ చర్మానికి ఉజ్జ్వల కాంతి నిస్తుంది. మొటిమలు మటుమాయమవుతాయి. కొన్ని వారాల్లో నవ్వే మార్పు వలన మీలో విశ్వాసం పెంపొందుతుంది. మీరు రోజంతా తాజాగా యవ్వనభరితులుగా సహజ సౌందర్యంతో హాయిగా వుంటారు.

"**నరూప్ లేప**" అన్ని ప్రముఖ మెడికల్ మరియు జనరల్ స్టోర్సులో లభిస్తుంది.

చిన్న సీసా ధర రూ. 6/—(చిన్నది)
రూ. 10—80(పెద్దది)
అన్ని పన్నులు అదనం.

పంపిణీదారులు:
**మోతీ అండ్ కంపెనీ,**
సుల్తాన్‌బజార్, హైదరాబాద్—500001

M. K. Publicity


ఆలోచిస్తూనే గడుపుతూంది. తనెప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని అనుకోలేదు. ఆకస్మికంగా ఇలా జరగడంతో ఆమె మనసు పరిపరి విధాలుగా సతమతమవుతూంది.

ఆలోచనలతోనే ఆ రోజు మంచం ఎక్కింది, భోజనం చెయ్యకుండా.

ఆ మరునాడు—

ప్రభాకర్ లేచేసరికి, పక్క గదిలోంచి సరిత గొంతు వినిపిస్తూంది అతనికి.

గీతతో ఆమె ఏదో చెపుతూ నవ్వుతూంది.

ఆత్రంగా ప్రభాకర్ ఆ గదిలోకి వెళ్ళాడు. వెంటనే ఉలిక్కి పడ్డాడు. అతని కళ్ళు మెరిశాయి. తాను ఆశించినట్లే సరిత రెండు జడలతో కనిపించేసరికి చూపులతోనే ఆమెకు 'థాంక్స్' తెలిపాడు.

సరిత సిగ్గుతో తల దించుకుంది.

"అన్నయ్యా! చూడు, సరిత రెండు జడలు వేసుకుంది. నువ్వు దేలా ఉందంటావు?" గీత అడిగింది, నవ్వుతూ.

ఏం చెప్పాలో వెంటనే ప్రభాకర్‌కు అర్థం కాలేదు. కొన్ని క్షణాలు ఆగి చెప్పాడు, "చూసే కళ్ళ బట్టి ఉంటుంది బాగు, బాగుండక పోవడం."

"అది సరే. నీ కళ్ళకు ఎలా ఉందంటావ్?"

ప్రభాకర్ ఇరకాటంలో పడ్డాడు.

కానీ, ఆగి అడిగాడు "నిజం చెప్పనా?" అని.

"ఊఁ" కొట్టింది గీత.

సరితలో ఆత్రత పెరుగుతూంది, ప్రభాకర్ ఏం చెప్తాడో అని.

"అటు చూడండి" అన్నాడు ప్రభాకర్, కిటికీ వంక చూపిస్తూ.

వాళ్ళు చూశారు.

"ఏముంది? కిటికీ. అంతే?" గీత అంది, సందేహంగా.

"ఆ కిటికీ లోంచి బయటికి చూడండి. ఒక చెట్టు కనిపిస్తూందిగా?"

"ఆఁ."

"ఆ చెట్టు మీద ఏముంది?"

"ఏమీ లేదే!"

"అరే! ఆకాశం లేదూ?"

"ఆఁ. ఉంది. అబ్బ! ఏమి టన్నయ్యా? త్వరగా చెప్పు. ఏమిటీ సస్పెన్స్!"

"ఆఁ. మా అన్నయ్య ఎప్పుడు సరిగ్గా ఏ విషయాన్ని చెప్పేరు లేవే. . ." సరిత కూడా విసుక్కుంటూంది.

"ఏమిటీ?! ఎప్పుడూ చెప్పలేదా?" సరిత వంక చూస్తూ అడిగాడు ప్రభాకర్, కొంటెగా నవ్వుతూ.

"వూఁహూఁ." సరిత కళ్ళు పెద్దవి చేసింది.

"చెప్పనా?"

"ఏమిటంటా?"

"నిన్న సాయంకాలం .. .మాటేగా చెప్పలేదూ?"

సరిత ఉలిక్కి పడింది. గీత వంక చూసింది, ఏదో తప్పు చేసిన దానిలా.

కానీ, గీత వాళ్ళ సంభాషణను పట్టించుకోక, "ఇంతకీ ఆకాశం వరకు వచ్చింది నీ పోలిక" అంది ప్రభాకర్‌తో, చిరాకుగా.

"ఆఁ. వచ్చిందా? ఆకాశంలో ఏమున్నాయ్?"

"మేఘాలు."

"అవునా? కాలం కాని కాలంలో ఆకస్మికంగా వర్షం వస్తూందంటే కారణం సరిత రెండు జడలు వేసుకోవడమే" అంటూ తేలికగా నవ్వేశాడు ప్రభాకర్.

గీత, సరిత కూడా అతనికి వంత కలిపారు, చిరునవ్వులతో.

రాను, రాను ప్రభాకర్ మనసుకు మరీ దగ్గర అవుతూంది సరిత.

సరితే తన ప్రాణంగా ప్రభాకర్ కలలు కంటూ, ఎంతో ఆనందంతో రోజుల్ని దాటేస్తున్నాడు.

అలాంటి రోజుల్లోనే ఒక రోజున రాంబాబు గారికి ఆ వూరి నించి బదిలీ అయిపోయిందని ప్రభాకర్‌కు తెలిసింది. దానితో అతను ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు. సరితను క్షణం చూడకుండా ఉండలేని తను ఇకపై ఎలా ఉండ గలడు?

అందుకే, రాంబాబుగారిని కలిశాడు ప్రభాకర్, ఆ రోజు సాయంకాలం.

"చూడండి, రాంబాబుగారూ! మరో రెండు నెలల్లో సరిత పరీక్షలుగా? అటువంటప్పుడు సరితను మీరు తీసుకు వెళ్ళడం భావ్యం కాదు. మా ఇంట్లో ఉంచేసి, మీరు వెళితే బాగుంటుంది."

"బాగుంది. నాకు వండి పెట్టే వా రెవరు? అయినా, అది చదివి ఎవర్ని ఉద్ధరించాలి? పైగా పరాయి ఇంట్లో దాన్ని వదిలి ఎలా పోగలను?!" రాంబాబుగారు చిరాకుగా అన్నారు.

చుర్రుమంది ప్రభాకర్ మనసు. అయినా, తమాయించుకున్నాడు. కార్యసాధనకోసం మరోసారి సక్రమంగా ప్రయత్నించాడు. అయినా, లాభం లేక పోయింది. రాంబాబుగారు ప్రభాకర్ సూచనలను చెడ చెవిని పెట్టేశారు.

ఆ రోజు సరిత తండ్రితో కలిసి వెళ్ళిపోయింది.

సరిత వెళ్ళిపోతూ గీతను, గీత తల్లిని కలిసింది. వాళ్ళ ముందు చిన్న పిల్లలా ఏడ్చింది. వాళ్ళు కూడా ఓదార్చడం పోయి, ఏడుపులు మొదలు పెట్టారు.

ప్రభాకర్ తనగదిలో కూర్చుని ఉన్నాడు, నిర్జీవిలా.

అప్పుడే వచ్చింది సరిత.

సరితను చూసి కంట తడి పెట్టుకున్నాడు ప్రభాకర్.

సరిత కూడా డిటో.

ప్రభాకర్ ఏదో చెప్పాలని ప్రయత్నం చేశాడు. కానీ, సరిత ఒక మడత పెట్టిన కాగితాన్ని అతనికి అందించి వెళ్ళిపోయింది. అతను ఆత్రతతో ఆ కాగితం మడత విప్పాడు.

"ప్రభాకర్‌గారూ!

మీ మనసులో నా కో స్థానం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. కానీ, నా కా అర్హత, అదృష్టం లేదని తెలుసుకోవడానికి చాలా టైమ్ పట్టింది. సారీ! నన్ను, నా నిస్సహాయ జీవితాన్ని అర్థం చేసుకోండి, ప్లీజ్!

దయచేసి నన్ను ఏ విధంగానైనా కలవడానికి ప్రయత్నం చెయ్యకండి. నా చావును కోరకండి. నన్ను మరిచిపోండి.

క్షమించమనికోరే...
—సరిత."

ప్రభాకర్ ఆ ఉత్తరాన్ని చదివి కంపించిపోయాడు. అతని కామె ప్రవర్తన కొరడాతో చరిచి నట్టయింది.

ఈ సంఘటన జరిగిన చాలా రోజుల వరకు ప్రభాకర్ మామూలు మనిషి కాలేక పోయాడు.

## జీవితం నిశ్శబ్దాన్ని మింగిన చీకటి తుపాను చేసుకోకు

ఆకాశంలో గాలిపటం ఆనందంగా ఎగురుతున్నా-
ఎప్పటి కప్పుడు ఎదురుగాలి వేసే ప్రశ్నలకు
నిలువునా జవాబులిస్తూ-
జీవితాన్ని భవిష్యత్తులోకి తోడుకుంటుంది!
సృష్టి గుండెలో ఎన్ని అందాలున్నా-
అందాల అడుగుల్లో విషాదాలు కదులుతూనే ఉంటాయి!
ఆ విషాదాల నీడలోంచి జీవితాన్ని కాపాడుకోవాలి
లేకపోతే జీవితంతో విషాదం-
రెక్కల్లేని పక్షి అయి గూటిని విడనాడలేదు!
చేతులు ఎంత చిన్న వయినా ఆ చేతుల్లో....
సృష్టి రహస్యాలు దాగుండొచ్చు!
ఒక్క గుప్పెట్లోంచి కోటి విప్లవాల్ని పుట్టించొచ్చు
విప్లవాల్ని సృష్టించే చేతులతో-
జీవితాన్ని దిద్దుకో....
అనుభవాల ప్రవాహాల మీదుగా
జీవితాన్ని ఒడ్డుకు చేర్చుకో—
లేకపోతే జీవితం—
నిశ్శబ్దాల్ని మింగిన చీకటి తుపాను అయిపోతుంది!

- కొల్లూరి

తరవాత సరిత ఆంక్షకు బద్ధుడై, ఆమెను మరిచిపోవడానికి ప్రయత్నం చేశాడు, ప్రభాకర్.

ప్రయత్నాలు ఎంతగా చేస్తున్నా, ఉద్యోగం దొరక్క పోవడంతో, చివరికి ఒక మందుల కంపెనీ ప్రతినిధిగా సెలెక్టు అయి, ట్రెయినింగ్‌కు వెళ్ళిపోయాడు ప్రభాకర్.

ట్రెయినింగ్ కాగానే, జాబ్ వచ్చిం దతనికి.

ఇక, జాబ్‌లో చేరిన తరవాత ఎంతసేపూ స్టాటిస్టిక్స్, బిజినెస్ తప్ప, మరో ధ్యాస లేకుండా పోయింది ప్రభాకర్‌కు.

అప్పుడప్పుడు అతని తల్లి పెళ్ళి ప్రస్తావన తెస్తూండేది. కానీ, అతను ఆ విషయానికి అంత విలువ ఇచ్చేవాడు కాదు—ఎందుకో?

"చెల్లి పెళ్ళి కానీ. నాకేం తొందర వచ్చింది?" అంటూ దాటేస్తూండేవాడు.

* * *

"బాబూ! మేడ వచ్చేసింది" అన్న రిక్షావాడి మాటలకు ఆలోచనల్లోంచి ఈ లోకంలోకి వచ్చాడు ప్రభాకర్.

రిక్షావాడికి డబ్బు లిచ్చేసి, తన బాగ్ అందుకొని, ఆ మేడ ముందుకు వెళ్ళాడు. అతనికి అక్కడ వాచ్‌మన్ కనిపించాడు. వాడు ఒక బల్లమీద నడుము వాల్చి ఉన్నాడు.

ప్రభాకర్‌ను చూసి వాచ్‌మన్ లేచి కూర్చున్నాడు.

సరితను గురించి ప్రభాకర్ అతణ్ణే అడిగాడు.

అతడు, "మేడపైన మూడవ నంబర్ గదికి వెళ్ళండి" అని చెప్పాడు.

ప్రభాకర్ వెళ్ళే సరికి ఆ గది తలుపు దగ్గరగా మూసి ఉంది.

తలుపుమీద చిన్నగా తట్టాడు.

క్షణాల్లో తలుపు తెరుచుకుంది.

ప్రభాకర్‌ను చూసి పక్కకు తప్పుకుంటూ, "రండి" అంది సరిత.

ప్రభాకర్ లోనికి నడిచాడు.

సరిత కుర్చీ చూపించింది. అందులో కూర్చున్నాడు ప్రభాకర్.

మంచం మీద కూర్చుంది సరిత.

"నువ్వు ఉండవేమో అనుకున్నాను." సంభాషణను ఎలా మొదలు పెట్టాలో తెలియక ఆగి అన్నాడు ప్రభాకర్.

"ఈ సమయాల్లో ఇంట్లోనే ఉంటాను." నెమ్మదిగా చెప్పింది సరిత.

కొన్ని క్షణాలు ఆగి, "నువ్వు బాగా మారిపోయావు సుమీ!" అన్నాడు ప్రభాకర్, చిన్నగా నవ్వుతూ.

"మరి, వయసు పైబడుతూందిగా?" సరిత కూడా చిన్నగా నవ్వేసింది.

"పిల్లలా?" ప్రభాకర్ అడిగాడు.

"ఊఁ. పాప. క్రింద ఇంటివారు తీసుకు వెళ్ళారు ఇప్పుడే. తీసుకు వస్తా" అంటూ గది బయటికి నడిచింది సరిత.

ప్రభాకర్ గదిని పరిశీలనగా చూస్తున్నాడు. అప్పుడే అతని దృష్టిలో పడింది, టేబిల్ మీద ఉన్న 'ప్రథమ చికిత్స పెట్టె'. చిన్నగా నవ్వుకున్నాడు.

వెళ్ళి ఆ పెట్టెను తెరిచాడు. అందులోని సామగ్రిని పరిశీలనగా చూస్తున్నాడు. అంతలోనే సరిత వచ్చింది.

ఆమె రాకను గమనించిన ప్రభాకర్— "ఈ బాక్స్‌లో అన్నీ ఉన్నాయి. కాని, ఏస్పిరిన్ టాబ్లెట్స్, ఏంటీ సెప్టిక్ ఆయింట్‌మెంట్ లేవు. అవి కూడా ఉండాలిగా?" అన్నాడు ఆమెతో.

"మీ మెడికల్ వారితో అన్నీ గొడవలే. ఇది కడుపున ఉన్నప్పుడే వీళ్ళ నాన్నగారు దాన్ని కొన్నారు. దాని ఉపయోగం నా కింత వరకూ రాలేదు" అంటూ తన చేతిలోని పాపను ప్రభాకర్ కందించింది సరిత.

పాప బుగ్గ మీద ముద్దు పెట్టి, "ఏం పేరట?" అని సరిత నడిగాడు ప్రభాకర్.

"శ్యామల." చెప్పింది సరిత.

చిన్నగా నవ్వేసి, ప్రభాకర్ "వయసు ఎంత?" అని అడిగాడు.

"సంవత్సరం." సరిత.

"గుడ్. వయసుకు సరిపడ్డ ఆరోగ్యం ఉంది. ఈ వయసులో 19—20 పౌన్ల బరువు, 69—70 సెం. మీ. ఎత్తు ఉండాలి. పాపకు కొంచెం మించుగా ఆ రెండూ ఉంటాయి. అంతా నీ పోలికే సుమీ!" అన్నాడు ప్రభాకర్, సరిత వంక చూస్తూ.

సరిత ఏమీ మాట్లాడలేదు.

పాప తల్లివంక చూస్తూంది. నవ్వేస్తున్నట్టు చేతు లందిస్తూ, "దాదా" అంటూ మారాం చేస్తూంది.

ప్రభాకర్ పాపను సరిత కందించేశాడు.

"రండి. కూర్చోండి" అంది సరిత, ప్రభాకర్‌తో.

అతను మళ్ళీ కుర్చీలో కూర్చున్నాడు.

సరిత పాపను మంచం మధ్యలో కూర్చుండ పెట్టింది. కొన్ని ఆటబొమ్మలను తెచ్చి పాప ముందు పడేసి, తనూ మంచం మీద కూర్చుంది.

పాప బొమ్మలతో ఆడుకుంటూంది.

"మీ వారేం చేస్తున్నారు?" కొన్ని క్షణాల మౌనం తరవాత ప్రభాకర్ అడిగాడు, సరితను.

కొంతసేపు ఆగి, "లేరు. ఆయన పోయారు" అని చెప్పింది సరిత. ఆమె మాటల్లో ఎంతో బాధ కదలాడింది.

చివుక్కు మంది ప్రభాకర్ మనసు. అప్పుడే పరిశీలనగా చూశాడు ఆమె నుదుటి వంక. బొట్టు లేదు.

"నాన్నగారు ఎక్కడ ఉంటున్నారు?" నెమ్మదిగా అడిగాడు ప్రభాకర్.

"అతను కూడా లేరు. చనిపోయారు." నేల చూపులు చూస్తూ చెప్పింది సరిత.

"అరె! సారీ! అయామ్ సారీ!" నొచ్చుకున్నాడు ప్రభాకర్.

తల దించుకునే ఉంది సరిత.

"ఇప్పుడెలా?" అడిగాడు ప్రభాకర్.

తల ఎత్తి, "ఏమిటి?" అని ఆశ్చర్యంతో అడిగింది సరిత.

"జీవనం."

"ఏదో నాలుగు ప్రైవేట్లు చెప్పుకొని కాలాన్ని గడిపేస్తున్నాను. పైగా నాన్నగారి సంపాదన కొంత ఉంది." తేలికగా పలికింది సరిత గొంతు.

"మరి, నీ బంధువులు కాని, అత్తవారుకాని. .."

"నన్ను రమ్మంటారు. ఎలా వెళతాను?" అతనికి అడ్డు పడి అందామె.

సరిత ప్రశ్నకు సమాధానం చెప్పలేక పోయాడు ప్రభాకర్. అతని మనసు అంతా చిందర వందరగా ఉంది, 'సరిత ఇంత త్వరగా ఇలా మారిందేమిటా?' అని బాధ పడసాగాడు.

సరిత ఆగి అడిగింది, ప్రభాకర్ పెళ్ళి గురించి, తల్లి గురించి.

ప్రభాకర్ ముభావంగా వాళ్ళ గురించి చెప్పాడు.

తరవాత వాళ్ళిద్దరికీ మాటలు కరువయ్యాయి. ఎవరికి వారే మూగగా ఉండిపోయారు, చాలా సేపు ఆలోచనల్లో పడి.

"సరీ! అప్రస్తుత మనుకోకు. నా ప్రశ్నకు సూటిగా నీ సమాధానం కావాలి." అడిగాడు ప్రభాకర్, ఆలోచనలోంచి తేరుకుంటూ.

"ఏమిటి?"

"మళ్ళీ పెళ్ళి చేసుకోకూడదూ?"

ఉలిక్కిపడింది సరిత. ప్రభాకర్ కళ్ళలోకి సూటిగా చూసింది.

"ఆ ఆలోచన నాకు లేదు." లోగొంతులో చెప్పింది.

"ఏం?!"

"చెప్పలేను." ఎటో చూస్తూ అంది.

"సరీ!" ఆగి, పిలిచాడు ప్రభాకర్.

అతని వంక చూసింది సరిత.

"ఒక విషయం అడగనా?"

"ఏమిటి?!"

"నా గురించి ఏమైనా అడిగావా?"

"కాలాన్ని వృథా చెయ్యడం తప్పు, అలా చేస్తే ఎవరికేం లాభం? పైగా, బాధను కోరి తెచ్చుకున్నట్లు అవుతుంది."

తీక్షణంగా చూసి పిల్చుకున్నాడు ప్రభాకర్.

## నియమం

**ప్రతి యువకుడు ప్రధానంగా చూచుకోవలసిన విషయాలు రెండు-గౌరవం, శీలం.**

—రాక్ ఫెల్లర్

"సరి, నా గురించి నాకు నేనే చెప్పుకుంటాను నా తృప్తికోసం. నా వృత్తి నీకు తెలుసుగా? ఇక, నాకు పెళ్ళి కాలేదింకా."

సరిత చురుకుగా ప్రభాకర్ వంక చూసింది.

"చూడు, సరీ! తొలి చూపులోనే నీ గురించి నేను ఏదో మనసులో అనుకున్నాను. ఎన్నెన్నో కలలకు జీవం పోశాను. కాని, అన్నీ బూడిదలో పోసిన పన్నీరు అయ్యాయి. అయినా, నీ పై కలిగిన భావం ఇంకా నాలో ఉంది." ఆగాడు ప్రభాకర్.

మూగగా వింటూంది సరిత.

"చూడు, సరీ! ప్రేమికుడుగా అడుగుతున్నాను. నిన్ను పెళ్ళి చేసుకుంటాను. ఏమంటావ్?" అడిగాడు ప్రభాకర్.

అదిరి పడింది సరిత. మూగగా ప్రభాకర్ వంక చూస్తూ ఉండిపోయింది.

"అవును, సరీ! నిన్ను పెళ్ళి చేసుకుంటాను. కాదనకు, ప్లీజ్!" అంటూ లేచి, ముందుకు కదిలాడు ప్రభాకర్.

సరిత భుజాల మీద చేతులు వేసి, ఆమెను పైకి లేవనెత్తి, ఆమె కళ్ళలోకి చూశాడు.

ఆమె చూపుల్లో భావానికి అందనిది ఏదో కదలాడుతూంది.

"ఏమంటావు?" అడిగాడు ప్రభాకర్, ఆత్రంగా.

సరిత కళ్ళ వెంట నీరు జారుతూంది.

"ప్లీజ్! నీ నిర్ణయం చెప్పు, సరీ!"

కొన్ని క్షణాలాగి, అంది సరిత: "నన్ను... అర్థం చేసుకోండి ... నేను ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నానో ..."

ఆమెకు అడ్డుపడి, "నాకు తెలుసు. నే నర్థం చేసుకున్నాను. ప్రేమతో అడుగుతున్నాను. ప్లీజ్! నా మాట కాదనకు" అని ఆగాడు ప్రభాకర్.

అయోమయంగా ప్రభాకర్‌కేసి చూస్తూ ఉండిపోయింది సరిత, నోట మాట రాక.

"చూడు, సరీ! నేను వెళ్ళిపోవాలి. మరో 45 నిమిషాల్లో రైలు ఉంది. నా కో—ఎంప్లాయ్ లాడ్జి నించి రైల్వే స్టేషన్‌కు వెళ్ళిపోతాడు. నాకోసం చూస్తూ ఉంటాడు. త్వరగానే నక్కడికి వచ్చేస్తానని చెప్పాను. నేను వెళ్ళి వాడితో చెప్పేస్తాను— నేను రాలేనని. అలాగే మా ఎమ్. డి. గారికి లీవ్ లెటర్ వ్రాసి, వాడి కిచ్చేసి వచ్చేస్తాను. తరవాత మనిద్దరం పాపతో మా అమ్మ వద్దకు వెళదాం. ఆమె దీవెనలతో పెళ్ళి చేసుకుందాం. ఓ.కే" అంటూ హడావిడిగా అక్కడి నించి వెళ్ళిపోయాడు ప్రభాకర్.

చిత్తరపోయింది సరిత. చాలాసేపటి వరకు మామూలు మనిషి కాలేక పోయింది. 'ఎదుటి వారికి మీరు ఏ విధమైన అవకాశం ఇవ్వరు, ఎందుకో?' అని ప్రభాకర్ గురించి అనుకుంది.

ప్రభాకర్ ఇరవై నిమిషాల తరవాత తిరిగి వచ్చాడు. రిక్షా వాడికి డబ్బు లిచ్చేసి, మేడమీదకు వెళ్ళబోయాడు.

"చూడండి, బాబూ! మీరేనా ప్రభాకర్ గారంటే? అని వాచ్‌మన్ అడగడంతో, తన ప్రయత్నాన్ని విరమించుకున్నాడు.

"అవును. ఏమిటి?"

"సరితమ్మగారు లేరు."

"వాట్?! ఎటు వెళ్ళారు?!"

"ఏమో? గది ఖాళీ చేసేసి, హడావిడిగా ఎటో వెళ్ళిపోయారు." వాచ్‌మన్ అబద్ధం అడాడు, సరిత కోరికపై.

షాక్ తిన్నాడు ప్రభాకర్.

"ఇదిగోనండి మీ బాగ్. దీన్ని, ఈ ఉత్తరాన్ని మీ కివ్వమని సరితమ్మగారు చెప్పారు."

వాచ్‌మన్ చేతిలోని కవరు అందుకున్నాడు ప్రభాకర్, ఆత్రంగా. కవరులోంచి ఉత్తరాన్ని తీసుకున్నాడు.

"ప్రభాకర్ గారూ!

నిదానంగా ఉత్తరాన్ని చదవండి. విషయాన్ని గ్రహించండి.

నా బిడ్డచేత మిమ్మల్ని 'నాన్నా' అని ఎలా పిలిపించగలను? నా ముందే నా బిడ్డ మిమ్మల్ని 'తండ్రి'గా ట్రీట్ చేస్తే, నేను భరించగలనా? కాస్త ఆలోచించండి. నన్ను అర్థం చేసుకోండి.

మీ మనసుకు కష్టం కలిగిస్తే క్షమించండి.

ఏది ఏమైనా, మీ ఉన్నతమైన మనసుకు నా అభినందనలు.

ఉంటాను మరి ...

—సరిత."

ప్రభాకర్ నిశ్చేష్టుడైపోయాడు, ఆ ఉత్తరాన్ని చదివి. చాలాసేపటి వరకు తేరుకోలేకపోయాడు. ప్రయత్నం మీద తేరుకుంటూ, తన బాగ్ అందుకున్నాడు. ఉరకలతో వస్తూన్న తన కన్నీరు వాచ్‌మన్ కంట పడకూడదని అక్కడినుంచి కదిలాడు.

భారంగా అతని అడుగులు పడుతున్నాయి, రైల్వే స్టేషన్ వేపు.

అదే సమయంలో తన గదిలో పాపను గుండెకు అదుముకుని, మూగగా రోదిస్తూంది సరిత. ★

